గ్రామాల్లో ముమ్మర ప్రచారం

చేగుంట మండలం బోనాల కొండపూర్‌లో ప్రచారం చేస్తున్న పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల జయరాములు, నేతలు

చేగుంట, నవంబర్ 17 : దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ చేగుంట మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని బోనాల కొండపూర్ గ్రామంలో శుక్రవారం మెదక్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మ్యాకల జయరాములు ఆధ్వర్యంలో పద్మశాలి కుల స్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. చెట్లతిమ్మాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు నాయిని రాజ్‌గోపాల్, ఎంపీటీసీ హోళియ నాయక్, సర్పంచ్‌లు మోహన్, స్వాతి శ్రీనివాస్‌తో పాటు నాయకులు మహమూద్‌అలీ, సురేశ్, రాజు, నందాల నాగభూషణం, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, శృతి, కర్రె రవీందర్, వెంకటి, మధుసూదన్‌తో పాటు పలువురు ఇంటింటి ప్రచారం చేశారు.

చేగుంట మండలం చెట్లతిమ్మాయిపల్లిలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న గ్రామస్తులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి

మనోహరాబాద్, నవంబర్ 17 : ఇటీవల అకాలమరణాలకు గురైన నర్సింహులు, జానయ్యల కుటుంబాలను పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి గురువారం పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యానికి గురైన బీఆర్ఎస్ నాయకుడు భిక్షపతిని పరామర్శించారు. అన్ని విధాలుగా ఆపదలో ఆదుకుంటానని, ఏ అవసరమున్న తనను సంప్రదించాలని కోరారు. నాయకులు మెట్టు సుధాకర్‌రెడ్డి, రమేశ్ ఉన్నారు.

ఎస్టీయూ చేగుంట మండలాధ్యక్షుడిగా గర్దాస్ మనోహర్‌రావు

ప్రమాణ స్వీకరణ చేస్తున్న నూతన కార్యవర్గం సభ్యులు

చేగుంట, నవంబర్ 17 : చేగుంట మండల ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు మండలశాఖ అధ్యక్షుడు గర్దాస్ మనోహర్‌రావు అన్నారు. మండలకేంద్రమైన చేగుంటలో శుక్రవారం ఎస్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి రాజ్‌గోపాల్, జిల్లా బాధ్యులు శివప్రసాద్, రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా, సమావేశంలో నూతన అధ్యక్షుడిగా గర్దాస్ మనోహర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా కె పెంటాగౌడ్, జిల్లా కార్యదర్శులుగా గందే పాండు, సీహెచ్ సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శులుగా వారాల నర్సింహులు, ఉపాధ్యక్షుడిగా పి కిషన్, ఆర్థిక కార్యదర్శిగా ఎం సలోమిలు ఎన్నిక్కయ్యారు. ఎన్నికల అధికారిగా కె.పోచయ్య, పరిశీలకులుగా దుర్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

కొనాయిపల్లి పీటీలో వడ్లను తూర్పార పట్టుతూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి, రాష్ట్ర నాయకుడు శేఖర్‌గౌడ్

గజ్వేల్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే

రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి

మనోహరాబాద్, నవంబర్ 17 : గజ్వేల్ గడ్డపై ఎగిరేది బీఆర్ఎస్ జెండానేనని, మూడో సారి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ గెలవడం తథ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి, రాష్ట్ర నాయకుడు శేఖర్ గౌడ్ అన్నారు. మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి పీటీలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ పురం నవనీతారవి ముదిరాజ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ధర్మేందర్ ముదిరాజ్, నాయకులు రమేశ్, సత్యనారాయణ, భాను, సత్యం తదితరులు పాల్గొన్నారు.

లక్ష మెజార్టీ తేవాలే..

రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి

మనోహరబాద్, నవంబర్ 17 : నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధిచేకూర్చిన సీఎం కేసీఆర్‌ను గజ్వేల్ నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీతో గెలిపించుకొని, మూడోసారి హ్యాట్రిక్ సీఎంను చేయాలని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం కొనాయిపల్లిలో ప్రచారం చేశారు. వారి వెంట స్థానిక నేతలు, రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి ఉన్నారు.

ఓటర్లతో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, నేతలు

భారీ మెజార్టీతో గెలవాలని పూజలు

చేగుంట, నవంబర్ 17 : దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకొని, భారీ మెజార్టీతో గెలవాలని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ ధర్మకర్త కిషన్‌రావు దేశ్‌ముఖ్ అన్నారు. చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్‌లోని స్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొరగొల్ల రాములు, మెల్క భిక్షపతి, అజయ్, బెదరబోయిన సురేశ్,ఎర్రగొల్ల కనుకయ్య, మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ లావణ్యరాజు, ముప్పిడి శ్రీకాంత్, మామిడాల వినయ్, ఆలయ పురోహితులు పురుషోత్తమాచారి, రఘునాథచారితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న ఆలయ ధర్మకర్త కిషన్‌రావు దేశ్‌ముఖ్, తదితరులు

పథకాలు దేశానికే ఆదర్శం

తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్



తూప్రాన్ మున్సిపల్ 14వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్

తూప్రాన్, నవంబర్ 17 : కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోవాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన పథకాలు, అభివృద్ధి, దేశానికే ఆదర్శమన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని, మరోసారి ఆశీర్వదించి సీఎం కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టీని కానుకగా ఇవ్వాలన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు అల్లాపూర్‌లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

తూప్రాన్ రూరల్‌లో..

తూప్రాన్ రూరల్ మండలంలోని ఇస్లాంపూర్, వెంకటరత్నాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తూప్రాన్ మండల ఎన్నికల పరిశీలకులు విద్యాసాగర్ రావు, ఎంపీపీ స్వప్న వెంకటేశ్ యాదవ్, జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, సర్పంచ్‌లు సుకన్య రమేశ్, వెంకట్‌రామిరెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, అహ్మద్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇస్లాంపూర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు